క్లుప్తంగా

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేట కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మైనార్టీ యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మైనార్టీ నాయకుడు రఫిక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు, సీనియర్ నాయ కులు వేణుగోపాల్ గౌడ్, రంగరి సంతోష్, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, మండల మైనార్టీ నాయకులు సలీం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాగులోకి అంబాజీపేట పెద్ద చెరువు నీరు


అంబాజీపేట పెద్ద చెరువు అలుగు తూము నుంచి వృథాగా పోతున్న నీరు

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట–అంబాజీపేట పెద్ద చెరువునీరు వాగులోకి పారుతోంది. అంబాజీపేట పెద్ద చెరువు అలుగు వద్ద అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు వీలుగా ఏర్పాటు తూము గండిపడటంతో నీరంతా వృథాగా పోతోంది. గతంలో నీరుడి సిబ్బంది పర్యవేక్షించేవారు. చెరువుల పర్యవేక్షణ చేయాల్సిన నీరుడి(వీఆర్ఏ) వ్యవస్థను తాజాగా రద్దుచేయడంతో చెరువు పర్యవేక్షణ కొరవడింది. ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మహాబైక్ ర్యాలీకి తరలిన బీజేపీ శ్రేణులు


రంగంపేట నుంచి వెళ్తున్న నాయకులు

కొల్చారం(నర్సాపూర్): బీజేపీ విస్తరణ, బలోపేతం కోసం నియోజకవర్గ స్థాయంలో ఆదివారం నిర్వహించిన మహాబైక్‌ర్యాలీకి మండలం నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. రంగంపేట బూత్ అధ్యక్షుడు గిరి ఆధ్వర్యంలో కోనాపూర్, పైతర ఏటిగడ్డ మాందాపూర్, తుక్కాపూర్ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు రంగంపేట నుంచి బైకులపై ర్యాలీగా వెళ్లారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ గ్రామానికి చెందిన గంగిడి పద్మ అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రూ.60 వేలు చెక్కు రూపంలో మంజూరు చేసింది. ఈ చెక్కును ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు సిందె చంద్రం చేతులమీదుగా లబ్ధిదారు కుటుంబానికి అందజేశారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సరోజినీనగర్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ అన్నారు. ఆదివారం మండల పరిధి గోమారం గ్రామంలో ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మురళీధర్ యాదవ్, వల్దాస్ మల్లేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నరక దారులు

- రోడ్డు మధ్యలో మోకాలిలోతు గుంతలు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు
- చర్యలు చేపట్టాలని వినతి


చేవెళ్ల శివారు రోడ్డు దుస్థితి

అల్లాదుర్గం(మెదక్): రహదారులు నరక దారులుగా మారుతున్నాయి. రోడ్డు మధ్యలో మోకాలి లోతు గుంతలు పడటంతో ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఏళ్ల గడుస్తున్న రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో వాహనాల్లో రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారినపడుతున్నారు. కొందరు క్షతగాత్రులవగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ స్వగ్రామానికి వెళ్లే రోడ్డు కూడా అధ్వానంగా మారింది. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

- అల్లాదుర్గం ఐబీ చౌరస్తా నుంచి జహీరాబాద్ వెళ్లే రోడ్డు మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉంది. అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ నుంచి వట్‌పల్లి, రాయికోడ్ మండలం మైబత్‌పూర్ వరకు బీటీ రోడ్డు దెబ్బతింది. భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డు అందోల్ నియోజకవర్గం పరిధిలో ఉంది.
- ఇటీవల కురిసిన వర్షాలకు భారీ గుంతలు పడ్డాయి. మోకాలి లోతు గుంతలు అడుగడుగునా ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో వాహనదారులు పడుతున్న బాధలు వర్ణనాతీతం.తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కనీస మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- జహీరాబాద్, ఝరాసంగం, సిద్ధి వినాయక దేవాస్థానానికి వెళ్లేందుకు ఈ దారిలోనే రాకపోకలు సాగిస్తారు. కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు వెళ్లాలంటే ఈ మార్గమే దిక్కు. అధ్వాన్నంగా మారిన రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో భక్తుల కిటకిట


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి శ్రీనల్ల పోచమ్మదేవి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. భక్తులు బోనాలు సమర్పించడంతోపాటు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆలయ ఏర్పాట్లను ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ సాయాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, ఆలయ ధర్మకర్తలు పర్యవేక్షించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి
మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు


వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ: తమను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మెదక్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మెదక్ మున్సిపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్నా తాము మాత్రం అట్టడుగు వెళ్తున్నామన్నారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్నా తమను పట్టించుకోవడంలేదని వాపోయారు. చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ కౌన్సిల్ సమావేశంలో సిబ్బందికి వేతనాలు పెంచాలని, రెగ్యులరైజ్ చేయాలని ప్రతిపాదించినా అధికారులు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఇంటికి పంపాలి
టీపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): హామీలను నిలబెట్టుకోని బీఆర్ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వడియారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం ఆదేశిస్తే కాంగ్రెస్ నుంచి పోటీచేస్తానని, కార్యకర్తలు ఆదరిస్తే అండగా ఉంటానన్నారు. ఉచిత విద్యుత్ దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి అమలు చేసారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఇచ్చిన ఒక్క హామీ కేసీఆర్ నిలబెట్టుకోలేదని ఆరోపించారు. పలు గ్రామాల ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉమ్మడి చేగుంట మండల అధ్యక్షుడు పెంటారెడ్డి, మాజీ సర్పంచులు రాంరెడ్డి, సీనంరెడ్డి, బాల్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మైసొద్దీన్, విష్ణువర్ధన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, శాంతాబాయి, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ షేక్ లాల్ మదర్

నర్సాపూర్‌రూరల్: యువత అన్ని రంగాలలో ముందుండాలని నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదర్ అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో యువత ఆదర్శవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనాలు పాటించాలని, వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ శివకుమార్ సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ కదారి నాగరాజు, ఏఎస్ఐ సుందర్ రాజు, వార్డు సభ్యులు మల్లగౌడ్, ప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు లక్ష్మణ్, శంకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

వైభవంగా గ్రామదేవతలకు బోనాలు


బోనాల ఉత్సవాల్లో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి తదితరులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణమాస బోనాల ఉత్సవాలను నేత్ర పర్వంగా నిర్వహించారు. ఏటా శ్రావణమాసంలో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం ఆనావాయితి. అందులో భాగంగా కొత్తపేట, పోతులబోగూడ గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు.

పాడిపంటలతో సంతోషంగా ఉండాలి

కొత్తపేటలోనిర్వహించిన బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్ సాన్వీ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి


కౌడిపల్లిలో వివరాలను పరిశీలిస్తున్న నర్సాపూర్ ఆర్‌డీఓ శ్రీనివాసులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 ఏళ్ల నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముసాద్దిక్, జగ్గంపేట సర్పంచ్ మాంతప్ప, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నమోదు ప్రక్రియ పరిశీలన

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని చిన్నశంకరంపేట తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి రాజేశ్వర్ పరిశీలించారు. ఆదివారం చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలతో పాటు మడూర్, గవ్వలపల్లిలోని పోలింగ్ కేంద్రం వద్ద నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమ వివరాలను బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు.

జాబితాలో తప్పులు ఉండొద్దు

వెల్దుర్తి(తూప్రాన్): తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించాలని మండల తహసీల్దార్ తులసీరాం అన్నారు. ఆదివారం మండలంలోని వెల్దుర్తి, హస్తాల్‌పూర్‌లో ఓటరు నమోదు, సవరణలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.

18 ఏళ్లు నిండినవారు..

చేగుంట(తూప్రాన్): 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ గియాసున్నీసా బేగం అన్నారు. చేగుంట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటుచేసిన ఓటరు నమోదు శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేయించుకోవాలని, అలాగే కార్డులో ఏమైన తప్పులుంటే సవరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, ఎంపీటీసీ వెంకటలక్ష్మీ వార్డు మెంబర్ యాదగిరి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం నర్సాపూర్ ఆర్‌డీఓ శ్రీనివాసులు సందర్శించారు. ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం నిర్వహించారు. కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఫరీద, కమల, సుమిత్ర, నిర్మల పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన

పెద్దశంకరంపేట(మెదక్): 18 ఏళ్లు నిండిన యువతీయువకులు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని నారాయణఖేడ్ ఆర్‌డీఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీబాయ్, ఆర్ఐ శరణప్ప, కార్యదర్శి వెంకటరాములు, బీఎల్ఓలు స్వరూప, మమత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

టేక్మాల్(మెదక్): మండలంలోని కాద్లూర్‌లో అందోల్ ఆర్డీఓ పాండు ఓటర్ నమోదు ప్రక్రియను ఆదివారం పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండి నవారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సాయిశ్రీకాంత్, నాయకులు రాజేందర్, మల్లేశం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో..

గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆదివారం గ్రామసర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ పర్యవేక్షించారు. గ్రామంలోని గాంధీ భవన్, గ్రామ పంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొందాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు రాజేశ్వరి, ప్రమీల, బుజ్జమ్మ, లక్ష్మి, సుమిత్ర పాల్గొన్నారు.


పెద్దశంకరంపేటలో వివరాలు తెలుసుకుంటున్న నారాయణఖేడ్ ఆర్డీఓ వెంకటేశ్వర్లు


చిన్నశంకరంపేటలో వివరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి రాజేశ్వర్


వెల్దుర్తిలో వివరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ తులసీరాం

దాడిచేసిన వారిపై ఫిర్యాదు

నర్సాపూర్‌రూరల్: గొడవ పడుతున్నవారికి నచ్చచెప్పే ప్రయత్నం చేస్తుండగా తనపై దాడిచేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆదివారం నర్సాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 26వ తేదీన నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఆగుఒగ్గు మహేష్ పొరుగున ఉండే ఆగుఒగ్గు లక్ష్మీ గొడవ పడుతుండగా వారిని విడిపించేందుకు వెళ్లినట్లు పాత్లోత్ జెమ్లా వెల్లాడు. దీంతో మహేష్ ఇనుపరాడ్‌తో అతడి తలపై కొట్టాడు. గ్రామస్తులు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయట పడ్డానని, తనపై దాడిచేసిన మహేష్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నర్సాపూర్‌రూరల్: తమ అన్నయ్యను అకారణంగా కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్‌కు చెందిన దాడిగే మల్లేశం ఆదివారం నర్సాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మొక్కలను సంరక్షించాలి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలం భీంరావుపల్లి గ్రామంలో కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలననారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్తారి, పంచాయతీ కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.



అ‘పూర్వ’ సమ్మేళనం

రామాయంపేట(మెదక్): 1999– 2000 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం నార్సింగిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఇటీవల మృతి చెందిన తోటి విద్యార్థుల మృతికి సంతాపం తెలిపారు. 2025లో మళ్లీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని తీర్మానించారు.

సంక్షిప్త వార్తలు

◆ **29న సైక్లింగ్ పోటీలు**

రామాయంపేట(మెదక్): అంతర్జాతీయ సైక్లింగ్ దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీన రామాయంపేట నుంచి నార్సింగి మండల కేంద్రం వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధి దండు యాదగిరి తెలిపారు. 14, 17 ఏళ్లలోపు బాలబాలికలు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు సైకిల్ తెచ్చుకోవాలన్నారు. వివరాలకోసం 9959973723 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

◆ **ఆలయాల్లో శ్రావణ శోభ**

వెల్దుర్తి(తూప్రాన్): శ్రావణమాసం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారికి క్షీరాభిషేకం, హోమం చేశారు. అమ్మవారికి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

◆ **రెండోరోజు రిలే నిరాహార దీక్ష**



అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చిల్వెర ఐబీ చౌరస్తాలో అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం రెండో రోజుకు చేరుకున్నాయి. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, అల్లాదుర్గంకు మంజూరైన బీసీ బాలుర గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీక్షలో బద్రీ, రాములు, గోపాల్ , బేతయ్య, ముసా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **పారిశుధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ**

చేగుంట(తూప్రాన్): చేగుంట పారిశుధ్య సిబ్బందికి ఎస్‌వీ మార్ట్ నిర్వాహకులు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకుడు గోపి మాట్లాడుతూ తమ దుకాణం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు కళాకారుల సమావేశం**

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గ కళాకారుల సమావేశం ఈనెల 28వ తేదీన నిర్వహించనున్నట్లు నర్సాపూర్ డివిజన్ కళాకారుల సంఘం అధ్యక్షుడు నీరుడి కృష్ణ తెలిపారు. సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎంపీడీఓ ఆఫీసు సమీప పిల్లల పార్కులో జరుగుతుందన్నారు. డివిజన్ పరిధిలోని కళాకారులు తమ ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తమవెంట తీసుకురావాలని సూచించారు. సమావేశంలో కళాకారుల సమస్యలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చిస్తామన్నారు.

◆ **నేడు ఎమ్మెల్యే పర్యటన**

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం మండలంలోని మడూర్, శాలిపేట గ్రామాల్లో పర్యటిస్తారని చిన్నశంకరంపేట జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు ఆదివారం తెలిపారు. మడూర్‌లో ముదిరాజ్ భవన నిర్మాణానికి, సాలిపేట గ్రామంలో యువజన సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన, మహిళా సంఘం భవన ప్రారంభిస్తారన్నారు. అనంతరం మండలంలోని కల్యాణలక్ష్మి చెక్కులు, లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేస్తారని వివరించారు.

◆ **నార్సింగి మండల బీజేపీ అధ్యక్షుడి మృతి**


మహంకాళి (ఫైల్)

రామాయంపేట(మెదక్): అనారోగ్యంతో నార్సింగి మండల బీజేపీ అధ్యక్షుడు గుర్రాల మహంకాళి (45) ఆదివారం మృతిచెందారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. పార్టీపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీఇచ్చారు. మహంకాళి పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.

◆ **స్వామివారి కీర్తనలు**

హవేళీఘనపూర్: భజన సంకీర్తన పరిషత్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో హవేళీఘనపూర్ శ్రీ యోగీశ్వర భూమినాథ్ మహరాజ్ భజన మండలి సభ్యులు ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఆయా జిల్లాలకు చెందిన భజన మండలి సభ్యులతో పాటు హవేళీఘనపూర్ సభ్యులు పాల్గొని కీర్తనలు ఆలపించారు.